www.eenadupratibha.net

# BOARD OF SECONDARY EDUCATION (TELANGANA)

## SUMMATIVE ASSESSMENT – II

## TENTH CLASS SOCIAL STUDIES MODEL PAPER

## PAPER – I (TELUGU VERSION)

సమయం: 2 గం.45 ని. | **పార్ట్ – A & B** | గరిష్ఠ మార్కులు: 40

సూచన: ప్రశ్నపత్రం (A & B) చదువుకోవడానికి 15 నిమిషాలు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించారు.

సమయం: 2 గంటలు | **పార్ట్ – A** | మార్కులు: 35

### సెక్షన్ – I

సూచన: కింది అన్ని ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో సమాధానాలు రాయండి. **7 × 1 = 7**

**1.** విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వాలు ఎందుకు ప్రయత్నిస్తాయి?

**2.** రాంపురంలోని వ్యవసాయ కూలీలకు కనీస కూలీ కంటే తక్కువ కూలీ ఎందుకు లభిస్తుంది?

**3.** భారతదేశంలో స్త్రీ శిశు హత్యలు ఎక్కువగా జరుగుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. దీనికి రెండు కారణాలు రాయండి.

**4.** కింది పటాన్ని పరిశీలించి ఇచ్చిన ప్రశ్నకు జవాబు రాయండి.




గంగా, బ్రహ్మపుత్రల సంగమం

ప్ర. గంగా, యమున నదులు ఎక్కడ కలుస్తున్నాయి? ఆ ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?

**5.** తెలంగాణ అవుట్‌లైన్ పటాన్ని గీయండి.

**6.** కింది పట్టికను చదివి, విశ్లేషించి రెండు వాక్యాలు రాయండి.

| కొన్ని రాష్ట్రాలకు సంబంధించి కొన్ని తులనాత్మక గణాంకాలు | | | |
|---|---|---|---|
| రాష్ట్రం | శిశుమరణాలు వెయ్యికి (2006) | అక్షరాస్యత శాతం (2011) | నికర హాజరు శాతం (2006) |
| పంజాబ్ | 42 | 77 | 76 |
| హిమాచల్ ప్రదేశ్ | 36 | 84 | 90 |
| బిహార్ | 62 | 64 | 56 |


www.eenadupratibha.net

**7.** కింది గ్రాఫ్‌ను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నకు జవాబు రాయండి.




ప్ర. ఏయే భాగాలవారు అతి తక్కువ, ఎక్కువ క్యాలరీలు తీసుకుంటున్నారు?

## సెక్షన్ – II

**సూచన: కింది అన్ని ప్రశ్నలకు 4 లేదా 5 వాక్యాల్లో సమాధానాలు రాయండి.**

**6 × 2 = 12**

**8.** ప్రపంచీకరణ ప్రభావం ఒకేరకంగా లేదు. వివరించండి.

**9.** ప్రజాపంపిణీ వ్యవస్థలోని లోటుపాట్లు తెలిపి, వాటిని నివారించడానికి సరైన సూచనలివ్వండి.

**10.** కింది గ్రాఫ్‌ను గమనించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




**i)** ఏ సంవత్సరం నుంచి జనాభా నిరంతరంగా పెరుగుతుంది?

**ii)** స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జనాభా నిరంతరంగా పెరుగుతూనే ఉంది. దీనికి రెండు కారణాలను రాయండి.

**11.** కింది గ్రాఫ్‌లలోని బాణం గుర్తులు ఏం సూచిస్తున్నాయి? భారత దేశంలో సాగుభూమి పంపిణీలో అసమానతలు ఉన్నాయా? మీ సమాధానానికి వివరణ ఇవ్వండి.




**12.** వలసలు వెళ్లినవారు ఆ ప్రాంతంలో సమస్యలు సృష్టిస్తారా/సమస్యలకు కారణం అవుతారా? మీ సమాధానానికి కారణాలు రాయండి.

**13.** హిమాచల్ ప్రదేశ్ విద్యాపరంగా బాగా అభివృద్ధి చెందింది. ఎందుకు?

## సెక్షన్ – III

**సూచనలు: i) కింది వాటిలో నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**ii) ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు ( Internal Choice) ఉంటుంది.** **4 × 4 = 16**

**14.** ఎ) హిమాలయ పర్వతాలు మానవాళికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి?

**(లేదా)**

బి) సేవారంగం ఇతర రంగాలకంటే ఏ రకంగా భిన్నమైంది? కొన్ని ఉదాహరణలతో వివరించండి.

**15.** ఎ) కింది పేరాను చదివి వ్యాఖ్యానించండి.

ఇంతకు ముందు భూమి వేడెక్కడానికి లేదా చల్లబడటానికి చాలా సమయం పట్టేది. దీని వల్ల భూమి మీద ప్రాణులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మారడానికి సమయం దొరికేది. ఇప్పుడు భూమి తొందరగా వేడెక్కుతోంది. ఇది వినాశకర మార్పులకు దారితీయవచ్చు. పారిశ్రామిక విప్లవం తరువాత భూమి వేడెక్కడానికి కారణం మానవ చర్యలే.

**(లేదా)**

బి) కింది పేరా చదివి మీ అభిప్రాయాలను తెలపండి.

భూగర్భజలాలకు సంబంధించిన చట్టాలు కాలం చెల్లినవి. ప్రస్తుత పరిస్థితులకు అనువైనవి కాదు. భూగర్భజలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజుల్లో ఈ చట్టాలు రూపొందించారు. ప్రస్తుతం బోరు బావులు పెద్ద మొత్తంలో నీటిని తోడేసే పరిస్థితిలో ఉన్నాయి.

**16.** ఎ) మానవుడి మనుగడకు పర్యావరణ పరిరక్షణ చాలా అవసరం. ప్రస్తుతం కాలుష్య కోరల్లో చిక్కుకున్న పర్యావరణాన్ని మీరు ఎలా రక్షిస్తారు?

**(లేదా)**

బి) వలసల నివారణపై ప్రజల్లో అవగాహన కలిగేలా ఒక కరపత్రాన్ని తయారు చేయండి.

**17.** ఎ) మీకిచ్చిన భారతదేశ పటంలో కిందివాటిని గుర్తించండి.

A) తూర్పు కనుమలు B) పంజాబ్ రాజధాని C) లక్షదీవులు D) కర్కటరేఖ

**(లేదా)**

బి) A) కెనరాతీరం B) సర్దార్ సరోవర్ ప్రాజెక్టు C) దక్కన్ పీఠభూమి D) హివారేబజార్

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు **పార్ట్ – B** మార్కులు: 5

సూచనలు: **i)** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**ii)** ప్రతి ప్రశ్నకు $\frac{1}{2}$ మార్కు.

**iii)** ప్రతి ప్రశ్నకు ఇచ్చిన నాలుగు సమాధానాల్లో సరైన జవాబును ఎన్నుకొని దాన్ని సూచించే ఆంగ్ల పెద్ద అక్షరాన్ని **(A, B, C, D)** పక్కన ఇచ్చిన బ్రాకెట్లలో రాయండి.

**iv)** దిద్దిన, చెరిపివేసి రాసిన సమాధానాలకు మార్కులు ఇవ్వరు. $10 \times \frac{1}{2} = 5$

## సెక్షన్ – IV

**1.** కిందివాటిలో సరికానిది. ( )

A) ఉన్నత హిమాలయాలు – హిమాద్రి

B) నిమ్నహిమాలయ శ్రేణిలో వేసవి విడిది – సిమ్లా

C) నిమ్నహిమాలయ, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలు – డూన్

D) భారతదేశానికి తూర్పు సరిహద్దుగా ఉన్న పర్వతాలు – శివాలిక్ శ్రేణి

**2.** కిందివాటిలో సరైంది. ( )

A) అందరి అభివృద్ధి లక్ష్యాలు ఒకే విధంగా ఉంటాయి.

B) ఒకరికి అభివృద్ధి అయినది మరొకరి అభివృద్ధి అవుతుంది.

C) ఒకరికి అభివృద్ధి అయినది మరొకరికి అభివృద్ధి కాకపోవచ్చు. అది మరొకరికి విధ్వంసం కూడా కావచ్చు.

D) ఏదీకాదు.

**3.** హిమాచల్ ప్రదేశ్‌లో చెప్పుకోదగిన విషయం ( )

A) ఆడపిల్లల పట్ల వివక్షత చూపడం

B) ఆడపిల్లల పట్ల అంతగా వివక్షత లేకపోవడం

C) ఆడపిల్లల పట్ల వివక్షత లేకపోవడం

D) ఏదీకాదు

**4.** క్లైమోగ్రాఫ్ దేన్ని సూచిస్తుంది? ( )

A) ప్రదేశం ఎత్తు B) అక్షాంశాలు

C) రేఖాంశాలు D) ఉష్ణోగ్రత, వర్షపాతాల్లో వ్యత్యాసం

**5.** రెండు నదుల కలయిక వల్ల పుట్టిన నది ( )

A) గంగ B) బ్రహ్మపుత్ర C) గోదావరి D) కృష్ణ

**6.** శ్రామిక జనాభా అంటే ( )

A) 18 నుంచి 58 సంవత్సరాల్లోపు వారు B) 15 నుంచి 59 సంవత్సరాల్లోపు వారు

C) 14 నుంచి 60 సంవత్సరాల్లోపు వారు D) 14 నుంచి 58 సంవత్సరాల్లోపు వారు

**7.** భారతదేశం నుంచి పశ్చిమాసియాకు వలస వెళ్తున్నవారు ఎవరు? ( )

A) నైపుణ్యం ఉన్నవారు B) నైపుణ్యం లేనివారు

C) నైపుణ్యం లేని, కొంత నైపుణ్యం ఉన్న పనివాళ్లు D) సాంకేతిక విద్య నైపుణ్యం ఉన్నవారు

**8.** కిందివాటిలో ఉత్పత్తి కారకం కానిది ( )

A) భూమి B) శ్రమ C) మూలధనం D) రవాణా సౌకర్యాలు

www.eenadupratibha.net

**9.** ఒక దేశం కంటే ఎక్కువ దేశాల్లో ఉత్పత్తులను నియంత్రించే సంస్థలను ఏమంటారు? ( )

A) ఏకజాతి సంస్థ  B) ప్రభుత్వ కంపెనీలు

C) విదేశీ సంస్థలు  D) బహుళ జాతి సంస్థలు

**10.** 'సైలెంట్ స్ప్రింగ్' (నిశబ్ద వసంతం) పుస్తక రచయిత ( )

A) కీన్స్  B) బావామహాలియా

C) రాచెల్ కార్సన్  D) మేధా పాట్కర్

www.eenadupratibha.net
www.eenadupratibha.net

# సమాధానాలు – A

## పార్ట్ – A

## సెక్షన్ – I

**1. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వాలు ఎందుకు ప్రయత్నిస్తాయి?**

జ: ✦ పన్నుల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం లభిస్తుంది.

✦ భారతీయులకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయి.

✦ విదేశీ మారకద్రవ్యం సంపాదించవచ్చు.

**2. రాంపురంలోని వ్యవసాయ కూలీలకు కనీస కూలీ కంటే తక్కువ కూలీ ఎందుకు లభిస్తుంది?**

జ: ✦ రాంపురంలో పని కోసం వ్యవసాయ కూలీల మధ్య తీవ్ర పోటీ ఉంది.

✦ పెద్ద రైతులు ట్రాక్టర్లు, నూర్పిడి యంత్రాలు, పంటకోత యంత్రాలపై ఆధారపడటం పెరగడంతో గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు లభించే పని దినాలు తగ్గిపోతున్నాయి. అందుకే రాంపురంలోని వ్యవసాయ కూలీలకు కనీస కూలీ కంటే తక్కువ కూలీ లభిస్తుంది.

**3. భారతదేశంలో స్త్రీ శిశు హత్యలు ఎక్కువగా జరుగుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. దీనికి రెండు కారణాలు రాయండి.**

జ: ✦ మగపిల్లవాడే కావాలని తల్లిదండ్రులు కోరుకోవడం ప్రధాన కారణం.

✦ అనేక కుటుంబాలు ఆడపిల్లలను భారంగా భావించి ఈ దారుణానికి ఒడిగడుతున్నాయి.

✦ వరకట్నాలు, స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాల కారణంగా ఆడశిశువులను వద్దనుకుంటున్నారు.

**4. కింది పటాన్ని పరిశీలించి ఇచ్చిన ప్రశ్నకు జవాబు రాయండి.**



*గంగా, బ్రహ్మపుత్రల సంగమం*

**ప్ర. గంగా, యమున నదులు ఎక్కడ కలుస్తున్నాయి? ఆ ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?**

జ: ✦ గంగా, యమునా నదులు అలహాబాద్ వద్ద కలుస్తున్నాయి.

✦ అలహాబాద్ ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో ఉంది.

**5.** తెలంగాణ అవుట్‌లైన్ పటాన్ని గీయండి.

జ:




**6.** కింది పట్టికను చదివి విశ్లేషించి రెండు వాక్యాలు రాయండి.

**కొన్ని రాష్ట్రాలకు సంబంధించి కొన్ని తులనాత్మక గణాంకాలు**

| రాష్ట్రం | శిశుమరణాలు వెయ్యికి (2006) | అక్షరాస్యత శాతం (2011) | నికర హాజరు శాతం (2006) |
|---|---|---|---|
| పంజాబ్ | 42 | 77 | 76 |
| హిమాచల్ ప్రదేశ్ | 36 | 84 | 90 |
| బిహార్ | 62 | 64 | 56 |

జ: ✦ పంజాబ్, బిహార్‌ల కంటే హిమాచల్ ప్రదేశ్ అక్షరాస్యత, నికర హాజరులో ముందంజలో ఉంది. శిశు మరణాలు కూడా తక్కువగా ఉన్నాయి.

✦ బిహార్‌లో సగం మంది పిల్లలు కూడా బడికి వెళ్లడం లేదు.

**7.** కింది గ్రాఫ్‌ను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నకు సమాధానం రాయండి.




ప్ర. ఏయే భాగాలవారు అతి తక్కువ, ఎక్కువ క్యాలరీలు తీసుకుంటున్నారు?

జ: ✦ జనాభాలో కింది పావు భాగం (కింది 25%) మంది అతి తక్కువ క్యాలరీలు తీసుకుంటున్నారు.

✦ జనాభాలో నాలుగో పై భాగం (పై 25%) మంది ఎక్కువ క్యాలరీలు తీసుకుంటున్నారు.

## సెక్షన్ – II

**8.** ప్రపంచీకరణ ప్రభావం ఒకేరకంగా లేదు. వివరించండి.

జ: ✦ ప్రపంచీకరణ వల్ల దేశాల మధ్య అనుసంధానం పెరుగుతున్నప్పటికీ దీని ప్రభావం ఒకేరకంగా లేదు.

✦ ప్రపంచీకరణ ప్రయోజనాలు సమానంగా పంపిణీ కాలేదు.

✦ సంపన్న వినియోగదారులకు, నైపుణ్యం, విద్య, అపారసంపద ఉన్న ఉత్పత్తిదారులకు అది ప్రయోజనకంగా ఉంది.

✦ సాంకేతిక పరిజ్ఞానంతో కూడుకున్న కొన్ని సేవలు విస్తరించినప్పటికీ వేలాది మంది చిన్న ఉత్పత్తిదారులు, కార్మికుల ఉపాధి, హక్కులకు భగం కలుగుతోంది.

✦ ఇతర దేశాల విధానాల్లో ధనిక దేశాల పెత్తందారీ ఆధిపత్యం, వాణిజ్యం, పెట్టుబడులు, అంతర్జాతీయ ఆర్థిక విధానాల్లో, దేశ వ్యవహారాల్లో ధనిక, పాశ్చాత్యదేశాలు మిగిలిన ప్రపంచాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి.

**9.** ప్రజాపంపిణీ వ్యవస్థలోని లోటుపాట్లు తెలిపి, వాటిని నివారించడానికి సరైన సూచనలివ్వండి.

జ: భారతదేశంలో ఆహార ధాన్యాలు ప్రజలకు అందుబాటులో ఉండటానికి, చౌకధరల దుకాణాలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి.

***లోటు పాట్లు:***

✦ నాణ్యమైన సరకులను అందించడం లేదు.

✦ చౌకధరల దుకాణాల్లో సరైన తూకం ఉండటం లేదు.

✦ ఒక్కోసారి ఏ సమయంలో వస్తువులిస్తారో తెలియక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

✦ అర్హత లేనివారు కూడా ఆహార వస్తువులను అందుకుంటున్నారు.

***నివారణ చర్యలు:***

✦ ప్రజలకు ఆరోగ్యకరమైన వస్తువులను మాత్రమే సరఫరా చేయాలి.

✦ సమయపాలన పాటించాలి.

✦ అర్హులకు మాత్రమే అందేటట్లు ప్రభుత్వం కృషి చేయాలి, నిఘా ఉంచాలి.

**10.** కింది గ్రాఫ్‌ను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.



**i) ఏ సంవత్సరం నుంచి జనాభా నిరంతరంగా పెరుగుతుంది?**

జ: 1921 నుంచి జనాభా నిరంతరంగా పెరుగుతుంది.

**ii) స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జనాభా నిరంతరంగా పెరుగుతూనే ఉంది. దీనికి రెండు కారణాలు రాయండి?**

జ: ✦ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతదేశంలో వైద్యరంగం బాగా పురోగమించింది. దీనివల్ల అంటురోగాల నియంత్రణ సాధ్యమైంది. శిశు మరణాలు తగ్గాయి. మరణాల శాతం తగ్గి, జననాల రేటు పెరిగింది.

✦ కరవు సమయంలో ఆహార ధాన్యాల తరలింపు, సహాయం లభించడం, చౌక ధరల దుకాణాల నిర్వహణ, ఇతర సంక్షేమ కార్యక్రమాల వల్ల జనాభా నిరంతరంగా పెరుగుతోంది.

**11. క్రింది గ్రాఫ్‌లలోని బాణం గుర్తులు ఏం సూచిస్తున్నాయి? భారతదేశంలో సాగుభూమి పంపిణీలో అసమానతలు ఉన్నాయా? మీ సమాధానానికి వివరణ ఇవ్వండి.**




జ: ✦ భారతదేశంలో సాగుభూమి పంపిణీలో అసమానతలున్నాయని పై గ్రాఫ్‌లు తెలియజేస్తున్నాయి.

✦ బాణం గుర్తులు భారతదేశంలోని సాగుభూమి పంపిణీలోని అసమానతలను సూచిస్తున్నాయి.

✦ రైతు జనాభాలో కేవలం 13% మాత్రమే మధ్య తరగతి, పెద్ద రైతులు ఉన్నారు. కానీ వీరి చేతిలో 52% భూమి ఉంది.

✦ 87% మంది ఉన్న చిన్నరైతుల వద్ద కేవలం 48% భూమి మాత్రమే ఉంది.

✦ అంటే భారతదేశంలో అత్యధిక సాగుభూమి కొద్దిమంది భూస్వాముల చేతుల్లోనే ఉంది. దీన్ని బట్టి అసమానతలు ఉన్నాయని చెప్పవచ్చు.

**12. వలసలు వెళ్లినవారు ఆ ప్రాంతంలో సమస్యలు సృష్టిస్తారా/ సమస్యలకు కారణం అవుతారా? మీ సమాధానానికి కారణాలు రాయండి.**

జ: ✦ సర్వసాధారణంగా వలస వెళ్లినవారు ఆ ప్రాంతంలో సమస్యలు సృష్టించరు. సమస్యలకు కారణం కూడా అవ్వరు.

✦ వీరు కేవలం ఉపాధికోసం వలస వెళ్లినవారు కాబట్టి వీరివల్ల ఇబ్బందులుండవు.

✦ కాలానుగుణ (తాత్కాలిక) వలస వెళ్లేవారు కొద్దికాలం మాత్రమే అక్కడ ఉంటారు. అంతేకాకుండా వీరు పేదవారు కావడంతో పెద్దగా సమస్యలుండవు.

✦ శాశ్వత వలస వెళ్లేవారు, అక్కడే స్థిరపడి, జనాభా పరంగా పెరిగితే సమస్యలు ప్రారంభమవుతాయి. ఉదా: శ్రీలంకలో ఉన్న తమిళులు.

**13. హిమాచల్ ప్రదేశ్ విద్యాపరంగా బాగా అభివృద్ధి చెందింది. ఎందుకు?**

జ: హిమాచల్ ప్రదేశ్ విద్యాపరంగా బాగా అభివృద్ధి చెందడానికి కారణాలు:

✦ హిమాచల్ ప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వం, తల్లిదండ్రులు, విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు విద్యపై ఎంతో ఆసక్తి చూపుతారు.

✦ రాష్ట్ర ప్రభుత్వం విద్యను ఉచితంగా అందించి, తల్లిదండ్రులకు నామమాత్రపు ఖర్చు అయ్యేలా చూసింది.

✦ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను బట్టి తగిన మొత్తంలో ఉపాధ్యాయులు, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు లాంటి సౌకర్యాలు కల్పించారు. ఆ తర్వాత కూడా ఈ సదుపాయాలను మెరుగుపరచి, విస్తృతం చేశారు.

✦ రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం సగటున ప్రతి విద్యార్థికి పెట్టే ఖర్చును పెంచి, విద్యకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చింది.

✦ విద్యార్థులకు చదువు పట్ల, ఆసక్తి కలిగే కార్యక్రమాలు చేపట్టారు.

## సెక్షన్ – III

**14. ఎ) హిమాలయ పర్వతాలు మానవాళికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి?**

జ: భారతదేశంలో హిమాలయ పర్వతాలు పడమర నుంచి తూర్పుకి 2400 కి.మీ. పొడవున ఒక చాపంలాగా విస్తరించి ఉన్నాయి. హిమాలయాలు మానవాళికి కింది విధంగా ఉపయోగపడుతున్నాయి.

✦ హిమాలయాల వల్ల శీతోష్ణస్థితి అనేక విధాలుగా ప్రభావితం అవుతుంది.

✦ ఇవి భారతదేశ ఉత్తర సరిహద్దును విభజిస్తూ, ఉత్తర సరిహద్దులో రక్షణ కవచాలుగా ఉండి, తీవ్ర చలికాలంలో మధ్య ఆసియా నుంచి వచ్చే చల్లనిగాలులను అడ్డుకుంటున్నాయి.

✦ వేసవిలో వర్షం కురవడానికి, పశ్చిమ కనుమలు దాటిన తరువాత ప్రాంతాల్లో రుతుపవన తరహా శీతోష్ణస్థితికి హిమాలయాలే కారణం.

✦ అవే లేకపోతే ఉత్తరప్రాంతం పొడిగా ఉండేది.

✦ హిమానీ నదాల నుంచి నీరు అందడంతో హిమాలయ నదుల్లో (గంగ, సింధు, బ్రహ్మపుత్ర) సంవత్సరం పొడవునా నీరు ప్రవహిస్తూ ఉంటుంది.

✦ జీవ నదులుగా పిలిచే ఈ నదులు కొండల నుంచి కిందకి తెచ్చే ఒండ్రు మట్టి వల్ల మనదేశంలోని ఉత్తర మైదాన ప్రాంతాలు చాలా సారవంతంగా మారాయి.

✦ హిమాలయాల్లోని సతతహరిత అరణ్యాలు పర్యావరణాన్ని కాపాడటానికి ఉపయోగపడుతున్నాయి.

✦ ఇక్కడున్న వేసవి విడిదులు పర్యాటకులను ఆకర్షించి విదేశీ మారకద్రవ్యం లభించేటట్లు చేస్తున్నాయి.

**(లేదా)**

**బి) సేవారంగం ఇరత రంగాల కంటే ఏ రకంగా భిన్నమైంది? కొన్ని ఉదాహరణలతో వివరించండి.**

జ: తృతీయ రంగాన్నే 'సేవారంగం' అని కూడా అంటారు. వస్తువులను నేరుగా తయారు చేయకుండా వస్తువుల ఉత్పత్తికి, ప్రజలకు అవసరమైన సేవలను తృతీయ రంగం అందిస్తుంది. వ్యవసాయ, పరిశ్రమల రంగాల కంటే సేవారంగం భిన్నమైంది. ఎందుకంటే.....

✦ గత 50 సంవత్సరాల్లో అభివృద్ధి చెందిన దేశాల్లో సేవారంగానికి లభించే ప్రాధాన్యం మారుతోంది.

✦ మిగతా రెండు రంగాల కంటే ఇది అతి పెద్దరంగంగా అభివృద్ధి చెందుతోంది.

✦ మొత్తం ఉత్పత్తిలో సేవారంగం ప్రముఖస్థానంలో ఉంది.

✦ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ, పరిశ్రమల రంగాలు పుష్టినిస్తే సేవారంగం దాన్ని ఆధునికీకరిస్తుంది.

✦ ఈ రంగం ఇతర రంగాల అభివృద్ధికి పరిపూరక రంగంగా పనిచేస్తుంది.

**ఉదా:** ఉత్పత్తి పెరగడానికి అవసరమైన అవస్థాపనా సౌకర్యాలను ఇది అందిస్తుంది.

✦ పరిశ్రమల రంగం అభివృద్ధి చెందాలంటే యంత్రపరికరాలు, విద్యుత్ (శక్తి వనరులు) బీమా సౌకర్యాలు, రవాణా, మార్కెట్ సౌకర్యాలు, బ్యాంకులు లాంటి సేవలు అవసరం.

✦ వ్యవసాయరంగం అభివృద్ధి చెందాలంటే సాగునీరు, విద్యుత్, రవాణా సౌకర్యాలు, రసాయనిక ఎరువులు లాంటి సేవలు అవసరం.

✦ పని చేసేవారిలో కూడా ఇప్పుడు ఎక్కువ మంది సేవారంగంలో ఉపాధి పొందుతున్నారు. ఉదా: వ్యాపారం, హోటళ్లు, రవాణా, రైల్వేలు, విమానాలు, టీవీలు, తంతితపాలా, పత్రికలు, బ్యాంకులు, ప్రసార మాధ్యమాలు.

**15.** ఎ) కింది పేరాను చదివి వ్యాఖ్యానించండి.

**ఇంతకు ముందు భూమి వేడెక్కడానికి లేదా చల్లబడటానికి చాలా సమయం పట్టేది. దీని వల్ల భూమి మీద ప్రాణులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మారడానికి సమయం దొరికేది. ఇప్పుడు భూమి తొందరగా వేడెక్కుతోంది. ఇది వినాశకర మార్పులకు దారితీయవచ్చు. పారిశ్రామిక విప్లవం తరువాత భూమి వేడెక్కడానికి కారణం మానవ చర్యలే.**

జ: భూమిపై మనిషి చేస్తున్న తప్పిదాల వల్లే ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయనడంలో సందేహంలేదు.

✦ పారిశ్రామిక విప్లవం తరువాత భూమి వేడెక్కడానికి కారణం మానవ చర్యలే.

✦ ప్రస్తుతం భూమి వేడెక్కడాన్ని మానవ కారణంగా భూగోళం వేడెక్కడం (AGW - Anthropagenic Global Warming) అంటారు.

✦ మానవజనిత కారణాల వల్ల భూమి వేడెక్కడంతో పాటు భౌమ్యవ్యవస్థ ఉష్ణప్రసరణలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి.

మానవ చర్యల వల్ల భూమి వేడెక్కడానికి కారణాలు:

✦ పారిశ్రామికీకరణ వల్ల ఆర్థికవ్యవస్థ బలోపేతం అవడమే కాకుండా మానవుడు విలాసవంతమైన జీవనవిధానానికి అలవాటుపడ్డాడు. అదేసమయంలో కంటికి కనిపించని శత్రువులా వాయుకాలుష్యం అనేక దేశాల్లో వ్యాపించింది. ఫలితంగా భూతాపం పెరిగిపోయింది.

✦ శిలాజ ఇంధనాలను (పెట్రో ఉత్పత్తులు) అధికంగా వినియోగించడం వల్ల కర్బన ఉద్గారాలు అత్యధికంగా విడుదలై భూగోళం వేడెక్కుతోంది.

✦ వ్యక్తిగత ఇంధన వాహనాలు పెరిగాయి.

✦ సహజవనరులను ఇష్టానుసారంగా కొల్లగొడుతున్నారు.

✦ కాగితం నుంచి కళేబరం వరకు ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు బహిరంగ ప్రదేశాల్లో విసిరేస్తున్నారు.

✦ చెత్తకుప్పలను ఎక్కడపడితే అక్కడ కాల్చేస్తున్నారు.

✦ విచక్షణా రహితంగా అడవులను నరికి వేస్తున్నారు.

**(లేదా)**

బి) కింది పేరా చదివి మీ అభిప్రాయాలను తెలపండి.

**భూగర్భజలాలకు సంబంధించిన చట్టాలు కాలం చెల్లినవి. ప్రస్తుత పరిస్థితులకు అనువైనవి కాదు. భూగర్భజలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజుల్లో ఈ చట్టాలు రూపొందించారు. ప్రస్తుతం బోరు బావులు పెద్ద మొత్తంలో నీటిని తోడేసే పరిస్థితిలో ఉన్నాయి.**

జ: ప్రస్తుతం భూగర్భజలాలే ప్రజలకు ప్రధానమైన నీటివనరు. ఈ నీటిని అధికంగా తోడేస్తే దానితో సంబంధం ఉన్న ఇతర ప్రాంతాలు కూడా ప్రభావితం అవుతాయి. కాబట్టి సరైన చట్టాలు లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

✦ భూగర్భజలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజుల్లో ప్రస్తుతమున్న చట్టాలను రూపొందించారు.

✦ అనేక రాష్ట్రాల్లో భూగర్భజలాలకు సంబంధించిన చట్టాలు కాలం చెల్లినవే. ప్రస్తుత పరిస్థితులకు ఇవి అనువైనవి కావు.

✦ భూమి హక్కుకీ, భూగర్భజలాలపై హక్కుకీ సంబంధం కలపడం ఈ నియమాల్లోని ప్రధాన లోపం.

✦ భూమిపై నుంచి భూగర్భజలాలను తోడుకోవాలి కాబట్టి ఈ నియమాలను అప్పట్లో రూపొందించారు.

✦ భూమి కింద నుంచి తీసిన భూగర్భజలాలపై ఆ భూ యజమానికి హక్కు ఉందని భావించారు. కానీ నీరు ప్రవహించే వనరు అన్న విషయాన్ని మరిచారు.

✦ తాగునీటికి మొదటిస్థానం ఇవ్వడం, దాన్ని పొందడం అనేది మానవ హక్కు.

✦ అందుకే నీరు అనేది ప్రవహించే ఉమ్మడి వనరు అని గుర్తించే చట్టాలు రావాలి.

✦ నేటి కాలానికి సరిపడని చట్టాలను మార్చాల్సిన ఆవసరం ఎంతైనా ఉంది.

**16. ఎ) మానవుడి మనుగడకు పర్యావరణ పరిరక్షణ చాలా అవసరం. ప్రస్తుతం కాలుష్యకోరల్లో చిక్కుకున్న పర్యావరణాన్ని మీరు ఎలా రక్షిస్తారు?**

జ: భూమిపై మనిషి చేస్తున్న తప్పిదాల వల్ల నేల, నీరు, గాలి కలుషితమైపోయాయి. చంద్రుడిపై కాలుమోపి ఘనత సాధించిన మానవుడు ఈ కాలుష్యాల నుంచి బయట పడలేకపోతున్నాడు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి మనిషి బాధ్యతగా వ్యవహరిస్తేనే పర్యావరణాన్ని కాలుష్యం నుంచి తప్పించడతోపాటు మనం కూడా సుఖంగా బతకవచ్చు.

నేను కింద తెలిపిన విధంగా పర్యావరణాన్ని రక్షిస్తాను:

✦ మొక్కలను నాటుతాను, వాటిని సంరక్షిస్తాను.

✦ తక్కువ దూరాలకు సైకిల్‌నే వాడతాను.

✦ ఎక్కడైనా లీకైన పైపు కనిపిస్తే పై అధికారులకు తెలియజేస్తాను.

✦ నీటిని పొదుపుగా వినియోగిస్తాను. కలుషితం చేయను.

✦ అవసరంలేని సమయంలో తిరిగే ఫ్యాన్, వెలిగే బల్బుల స్విచ్‌లను ఆపుతాను.

✦ పండగలప్పుడు ధ్వనిచేసే టపాసులను వాడను.

✦ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా సరైన పద్ధతిలో తొలగిస్తాను.

✦ ప్లాస్టిక్‌కు బదులుగా స్టీల్, గాజు పాత్రలను ఉపయోగిస్తాను.

✦ రీసైకిల్‌కు ఉపయోగపడే వ్యర్థాలను, పాత సామానులు కొనేవారికి అమ్ముతాను.

✦ తడి చెత్తను కంపోస్టు ఎరువుగా మారుస్తాను.

✦ ఇంకుడు గుంతల ద్వారా వర్షపునీటిని ఆదాచేస్తాను.

✦ **'నివారణ కంటే నిరోధం మంచిది'** Prvention is Beter than cure. అనే సామెత కాలుష్యం విషయంలో ఎంతో సబబైంది. దీనికి అందరి సహాయం కావాలి. అందుకే వారికి కాలుష్య విషయాలను తెలిపి, పరిసరాల పారిశుద్ధ్యం గురించి వారిలో చైతన్యం కలిగిస్తాను.

✦ పాఠశాలలో విద్యార్థులమంతా బృందాలుగా ఏర్పడి నినాదాలు, కరపత్రాలు ఉపయోగించి ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తాం.

✦ మన దేశంలో కాలుష్యాలను నివారించడానికి సరైన న్యాయ నిబంధనలు, చట్టాలు లేవు.

**(లేదా)**

**బి) వలసల నివారణపై ప్రజల్లో అవగాహన కలిగేలా ఒక కరపత్రాన్ని తయారు చేయండి.**

జ: వలసల నివారణపై కరపత్రం

**వలసలు వద్దు - ఉన్న ఊరేముద్దు**

కొంత మంది పనిలేదని, ఇంకా మంచి ఉద్యోగం చేయాలని, సదుపాయాలు బాగుంటాయని ఉన్న ఊరు నుంచి వేరే ఊళ్లకు వలస వెళ్తున్నారు. ఎక్కువగా ప్రజలు గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. ప్రజలు ఎక్కువగా పట్టణాలకు వలస వెళ్లడం వల్ల అక్కడ వారు అనేక ఇబ్బందులను ఎదుర్కోక తప్పదు. ఇలా వలస వెళ్లిన వారికి చౌకధరల దుకాణాల నుంచి సరకులు లభించవు. అవ్యవస్థీకృత రంగంలోనే ఉపాధి దొరుకుతుంది. సరైన గృహ వసతి ఉండదు. మురికి కూపాల్లో నివసించాల్సి వస్తుంది. పారిశుద్ధ్యంలేని వాతావరణంలో నివశించడం వల్ల అనారోగ్యాలకు గురి అవుతారు. గ్రామాల నుంచి పట్టణాలకు ఎక్కువగా వలస వెళ్లడం వల్ల వ్యవసాయ రంగం దెబ్బతింటుంది. తద్వారా ఆహార ధాన్యాల ధరలు పెరుగుతున్నాయి. వలసల కారణంగా చాలా మంది పిల్లలు మధ్యలోనే చదువును ఆపేస్తున్నారు. ప్రభుత్వం వలసకు గల కారణాలు తెలుసుకుని, వారికి అనుకూల పరిస్థితులు ఏర్పాటు చేయగలిగితే గ్రామాల్లో వలసలను నివారించవచ్చు.

www.eenadupratibha.net

**17.** ఎ) మీకిచ్చిన భారతదేశ పటంలో కిందివాటిని గుర్తించండి.

**A)** తూర్పుకనుమలు **B)** పంజాబ్ రాజధాని **C)** లక్షదీవులు **D)** కర్కటరేఖ

జ:




www.eenadupratibha.net

(లేదా)

బి) **A)** కెనరా తీరం **B)** సర్దార్ సరోవర్ ప్రాజెక్టు **C)** దక్కన్ పీఠభూమి **D)** హివారేబజారు

జ:




**పార్ట్ – B సమాధానాలు**

1–D; 2–C; 3–B; 4–D; 5–A; 6–B; 7–C; 8–D; 9–D; 10–C.

**రచయిత: బొమ్మిడి నారాయణరావు**